## క్లుప్తంగా

### నేడు ప్రాథమిక సహకార సంఘం సమావేశం

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం అత్యవసర సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు సీఈవో రాకేష్ తెలిపారు. ప్రాథమిక సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసానికి సంఘ సభ్యులు అందజేసిన తీర్మానం మేరకు ఈనెల 2న అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

### పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలు నేర్పించాలి

కాగజ్‌నగర్‌టౌన్: చదువుతో పాటు పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాలు నేర్పించాల్సిన అవసరం ఉందని సరస్వతి శిశు మందిర్ పాఠశాలల జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ కొత్తపల్లి అనిత అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని బాలాజీనగర్‌లో గల సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సోమవారం జ్యోతిప్రజ్వలన చేసి సమ్మర్ క్యాంప్ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఈనెల 1 నుంచి 20 వరకు విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో సంస్కృతి, సాంప్రదాయాలు, సదాచారం, భగవద్గీత శ్లోకాలతో పాటు వేదిక్ మ్యాథమెటిక్స్, యోగ ఆసనాలు నేర్పించనున్నట్లు తెలిపారు. 5 నుంచి 15 సంవత్సరాల పిల్లలు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాల ఆచార్యులు ఇందూరి వెంకటేశం, భారతి పాల్గొన్నారు.

### చలివేంద్రం ప్రారంభం

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌక్‌లో కార్మిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని కార్మిక శాఖ జిల్లా సహాయధికారి మజరున్నీసా బేగం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలు, కార్మికుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

### బీఆర్ఎస్ పార్టీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

బెజ్జూర్: మండలంలోని నాగుల్వాయి గ్రామానికి చెందిన బీఎస్పీ పార్టీ నాయకులు కావుడే నందయ్య ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కోనప్ప పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు బషారత్ ఖాన్, మాలీ సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కొట్రంగి రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు భీమన్న, అనంత్ రావ్ పాల్గొన్నారు.

### ఘనంగా డిగ్రీ కళాశాల వార్షికోత్సవం



నృత్యం చేస్తున్న విద్యార్థిని

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మీనరసింహం మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతస్థానంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రాజు, లెక్చరర్లు రాజేశ్వర్, జనార్దన్, దత్తాత్రేయ, దేవేందర్, వెంకటేశం, శారద, క్రిష్ణవేణి, టీమాజి, విద్యార్థులు పాల్గొన్నారు.

### యోగా క్యాంపును వినియోగించుకోవాలి



నిర్వాహకులు, విద్యార్థులతో ఏఎస్పీ

రెబ్బెన(ఆసిఫాబాద్): జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగా సమ్మర్ కోచింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్పీ అచ్చేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని గోలేటి టౌన్‌షిప్‌లో సమ్మర్ యోగా ఉచిత క్యాంపును సోమవారం ప్రారంభించారు. ఏఎస్పీ మాట్లాడుతూ నెల రోజుల పాటు కొనసాగే ఉచిత యోగా సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేసుకోకుండా యోగా సాధనపై దృష్టి సారించాలని కోరారు. యోగా సాధనతో మానసిక ప్రశాంతత చేకూరడంతోపాటు అనేక రోగాలను న యం చేసుకోవచ్చన్నారు. ప్రతిరోజూ ఉదయం 5.30 నుంచి ఏడు గంటల వరకు, సాయంత్రం 5.30 నుంచి 7 గంటల వరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో రెబ్బెన సీఐ అల్లం నరేందర్, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, కోచ్ అలేఖ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్, సర్పంచ్ సుమలత తదితరులు పాల్గొన్నారు.



కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



సిర్పూర్(టి): ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



కెరమెరి: ధనోరా శుద్ధజల కేంద్రంలో జెండా ఎగురవేస్తున్న కార్మికులు

# ఘనంగా మేడే వేడుకలు



తిర్యాణి: జెండా ఆవిష్కరిస్తున్న రంగు లచ్చగౌడ్

కాగజ్‌నగర్‌టౌన్: మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినం అని కార్మిక సంఘాల నాయకులు అన్నారు. పారిశ్రామిక ప్రాంతమైన కాగజ్‌నగర్ పట్టణంలో సోమవారం సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు రాజన్న, ముంజం ఆనంద్‌కుమార్, కోట శ్రీనివాస్, గులాం దస్తగిర్, త్రివేణి, శంకరమ్మ తదితరుల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం, ఎస్పీఎం ద్వారం, ఐసీడీఎస్ కార్యాలయం, పలు కాలనీల్లో మేడే జెండాలు ఎగురవేశారు. సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కేంద్రంలో..**

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ, ఇతర కార్మిక సంఘం భవనం ఆవరణలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేడే జెండాను సంఘం మండల అధ్యక్షుడు కొటారి కమలాకర్, జిల్లా అధ్యక్షుడు సప్త బాలకిషన్‌తో కలిసి ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, సంఘం ప్రధాన కార్యదర్శి దూడల అశోక్, కార్మికులు రవి, రాంచందర్, అఫ్రోజ్, ఆశన్న, రాజయ్య, తిరుపతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..**

మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతికుమారి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సోయం ఇందూరావు, రమేశ్, ఊషన్న, సుభాష్, హరీశ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**హమాలీ సంఘం ఆధ్వర్యంలో..**

జిల్లా కేంద్రంలోని సివిల్ సప్లయ్ గోదాం ఆవరణలో సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు తుకారాం, మోహన్, ప్రకాశ్, హేమాజి, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

**పెంచికల్‌పేట్‌లో..**

పెంచికల్‌పేట్: మేడే పురస్కరించుకుని మండల కేంద్రంలో సీఐటీయూ మండల అధ్యక్షురాలు చంద్రకళ ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం జెండా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశాకార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**దహెగాంలో..**



గోలేటి టౌన్‌షిప్‌లో జెండా ఆవిష్కరిస్తున్న కార్మికులు

దహెగాం: మండల కేంద్రంలోని స్థానిక ఐకేపీ కార్యాలయ ఆవరణలో సమ్మె చేస్తున్న వీవోఏలు ఘనంగా మేడే జరుపుకున్నారు. వీవోఏలు మేడే జెండా ఎగురవేశారు. వీవోఏలు మాట్లాడుతూ తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. వీవోఏలు రాజు, లక్ష్మి, సంగీత, స్వప్న, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**సిర్పూర్(టి)లో**

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని బస్టాండ్, వీవోఏల సమ్మె శిబిరం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ప్రాంతం నుంచి పలు వీధుల గుండా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతం, వీవోఏల శిబిరం వద్ద సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు కృష్ణమాచారి కార్మికులు పాల్గొన్నారు.

**తిర్యాణిలో..**

తిర్యాణి: కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధమవ్వాలని సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి రంగు లచ్చగౌడ్ అన్నారు. మేడే పురస్కరించుకుని మండల కేంద్రంలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. కార్మిక సంఘాల నాయకులు శ్యామ్‌రావు, మొగిలి, రవి, పోశం, సత్తయ్య, రాజం తదితరులు ఉన్నారు.

**కెరమెరిలో..**

కెరమెరి: కార్మికుల హక్కుల కోసం పోరాడుదామని సీఐటీయూ మండల కన్వీనర్ కూటికల ఆనంద్‌రావు అన్నారు. మేడే సందర్భంగా సోమవారం మండల కేంద్రంతో పాటు ధనోరాలోని మిషన్ భగీరథ శుద్ధ జల కేంద్రంలో జెండా ఎగురవేశారు. కార్మికులు వినోద్, నరసింహ, శ్రీనివాస్, పద్మ, నీలజ సిద్ధు ఉన్నారు.

**బెజ్జూర్‌లో..**

బెజ్జూర్: మండల కేంద్రంలో సోమవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్మికులు మండల కేంద్రంలోని వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.

**కౌటాలలో..**

కౌటాల: మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో మండల సీఐటీయూ నాయకులు, కార్మికులు సోమవారం 137వ మేడే దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సీఐటీయూ కార్యాలయం ఎదుట జెండా ఎగురవేశారు. నాయకులు మోరేశ్వర్, నాగేష్, హమాలీ సంఘం నాయకులు విఠల్, జనార్ధన్, ప్రకాశ్ పాల్గొన్నారు.



పెంచికల్‌పేట్: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

**విజయనగర గ్రామంలో..**

మండలంలోని విజయనగర గ్రామంలో మేడే పురస్కరించుకొని గ్రామంలోని కతోలిక చర్చిలో ప్రత్యేక పూజలు చేశారు. మేడే రోజునే 56ఏళ్ల క్రితం గ్రామాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కతోలిక సంఘం బిషప్ ప్రిన్స్ అంటోని, ఫాదర్లు సీజో, సతీష్, మనోజ్, టామ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**రెబ్బెనలో..**

రెబ్బెన: మండలంలోని గోలేటి, మండల కేంద్రంలో సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. పారిశ్రామిక ప్రాంతమైన గోలేటిలో ఏఐటీయూసీ నాయకులు బస్టాండ్ వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు ర్యాలీ నిర్వహించారు.



బెజ్జూర్: మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



ఆసిఫాబాద్‌అర్బన్: హమాలీ సంఘం ఆధ్వర్యంలో..



కౌటాల: సీఐటీయూ జెండా ఆవిష్కరిస్తున్న కార్మికులు



దహెగాం: జెండా ఎగురవేస్తున్న ఐకేపీ కార్మికులు

## స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

- కలెక్టర్ హేమంత్ సహదేవ్‌రావ్ బోర్కడే



మాట్లాడుతున్న కలెక్టర్ బోర్కడే

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లాలో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని కలెక్టర్ హేమంత్ సహదేవరావ్ బోర్కడే అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, ఆర్డీవో రాజేశ్వర్‌లతో కలిసి అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేకుండా రాజకీయ పార్టీల నాయకులు అధికారులతో కలిసి పని చేయాలని సూచించారు. బూత్‌స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ఫారం 6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులపై విచారణ జరుపుతున్నారన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు జాబితాలో పొరపాట్లు లేకుండా పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే బూత్‌స్థాయి అధికారికి, తహసీల్దార్‌లకు తెలియజేయాలన్నారు. జూన్ 1 నుంచి ఈవీఎం గోదాముల్లో ఈవీఎం పరికరాల పనితీరును వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించే కార్యక్రమం ఉంటుందన్నారు. సమావేశంలో ఎన్నికల డీటీ జితేందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి



తాటిపల్లిలో కోనప్పను ఎడ్లబండిపై ఊరేగింపుగా తీసుకెళ్తున్న గ్రామస్తులు

కౌటాల: నియోజకవర్గంలోని రైతుల శ్రేయస్సు కోసం నిత్యం కృషి చేస్తామని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. సోమవారం మండలంలోని మొగడ్‌దగడ్, తాటిపల్లి గ్రామాల రైతులు తాటిపల్లిలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానసభకు హాజరయ్యారు. రైతులు ఎమ్మెల్యే కోనప్పను ఎడ్లబండ్లపై ఊరేగించి ఘనంగా సన్మానించారు. వ్యవసాయానికి విద్యుత్ కనెక్షన్లు ఇప్పించేందుకు ఎమ్మెల్యే చొరవ తీసుకోవడంతో ఈ ఏడాది మిర్చి సాగు చేసి లాభాలు గడించినట్లు రైతులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోనప్ప మాట్లాడుతూ తాటిపల్లి, మొగడ్‌దగడ్ రైతులను ఆదర్శంగా తీసుకొని ఆయా గ్రామాల రైతులు పంటలు సాగు చేయాలన్నారు. అనంతరం అన్నదాన సత్రానికి రైతులు సమష్టిగా 5క్వింటాళ్ల మిర్చి అందజేశారు. కార్యక్రమంలో కౌటాల, చింతలమానెపల్లి ఎంపీపీలు బసార్కర్ విశ్వనాథ్, డుబ్బుల నానయ్య, సర్పంచులు సోయం సురేష్, దామోదర్, ఏడీ రాజేశ్వర్, ఏవో రాజేశ్, ఏఈవో ఘన్‌శ్యాం, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, నాయకులు రమేశ్, సంతోశ్, ప్రకాశ్, వెంకన్న, మహేశ్, దత్తు, రైతులు పాల్గొన్నారు.

## బుద్ధ విగ్రహం ఏర్పాటు పనుల పరిశీలన



విగ్రహం ఏర్పాటు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని నాగమ్మ చెరువులో నూతనంగా నిర్మిస్తున్న గౌతమ బుద్ధ విగ్రహ ఏర్పాటు పనులను సోమవారం సిర్పూర్(టి) ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నాగమ్మ చెరువులో గౌతమ బుద్ధ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. బుద్ధ విగ్రహ ఏర్పాటు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అనంతరం బుద్ధ విగ్రహ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల కోఆప్షన్ సభ్యుడు కిజర్‌హుస్సేన్, చీలపల్లి సర్పంచ్ యాదగిరి బ్రహ్మయ్య, ఎంపీటీసీ తుకారాం, నాయకులు చునార్కర్ ఉమాజీ, అఫ్సర్ ఖాన్, మల్కారి ప్రసాద్, ఇఫాత్‌హుస్సేన్ ఉన్నారు.

### కాంట్రాక్టు కార్మికులకు అండగా ఉంటాం

కాగజ్‌నగర్‌టౌన్: సిర్పూర్ పేపర్ మిల్లులో కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్న వర్కర్లకు అండగా నిలుస్తామని, వారికి ఇచ్చిన హామీ మేరకు డబ్బులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో మేడే పురస్కరించుకొని మిల్లు కాంట్రాక్టు కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు.

### కార్యదర్శులను రెగ్యులర్ చేయకుంటే ఆందోళన తప్పదు



మద్దతు తెలుపుతున్న బీజేపీ నాయకులు

ఆసిఫాబాద్‌అర్బన్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొట్నాక విజయ్ హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు సంఘీభావంగా సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట దీక్షలకు మద్దతు ప్రకటించారు. పంచాయతీ కార్యదర్శులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ సౌందర్య

రెబ్బెన: మండలంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఈజీఎస్ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని ఎంపీపీ జుమ్మిడి సౌందర్య అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈజీఎస్ ద్వారా పని చేసిన వారికి డబ్బులు త్వరగా అందేలా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో బుచ్చన్న, ఈసీ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### తపాలా కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్: తపాలా కార్యాలయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అన్నారు. సోమవారం మండలంలోని అడదస్నాపూర్‌లో బ్రాంచ్ తపాలా కార్యాలయం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తపాలా సేవలు అందించేందుకు, బ్యాంకింగ్ సేవలు లేని గ్రామాల్లో బ్రాంచ్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తపాలా శాఖ అధికారి సతీష్, సర్పంచ్ కౌసల్య, లింగు, సీత పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై

సిర్పూర్(టి): వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిర్పూర్(టి) ఎస్సై దీకొండ రమేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట వాహనాల తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాహనదారులు నిబంధనల మేరకు వాహనాల రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, ఇతర పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ తప్పక కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం వాహనాల ధ్రువపత్రాలతో పాటు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**

గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రమేశ్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని హీరాపూర్ గ్రామంలో గ్రామస్తులకు అసాంఘిక కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో గుడుంబా విక్రయం, పేకాట, బాల్య వివాహాలు నిర్వహించవద్దన్నారు. ఎలాంటి సమస్యలున్నా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

## గాలివాన బీభత్సం



కౌటాల: మండలంలో ఆదివారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. ఈదురు గాలులు, ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో మండలంలోని గుడ్లబోరి గ్రామానికి చెందిన మెస్రం సునీల్‌కు చెందిన రేకుల ఇల్లు పూర్తిగా కూలిపోయింది. ఇంట్లోని టీవీ పగిలిపోగా ధాన్యం తడిసిపోయింది. ప్రమాదంలో సుమారు రూ.3 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితులు వాపోయారు. బాధిత కుటుంబాన్ని సోమవారం సర్పంచ్ పాలే రాందాస్ పరామర్శించారు.